

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 9 జూలై 2025 8 పేజీలు



## బోధన్ మున్సిపల్ పరిధిలో పథకాల

# అమలు తీరుపై కలెక్టర్ సమీక్ష

### - ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో లక్ష్యాల సాధన కోసం నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన బోధన్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ ల జారీ తదితర అంశాలపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా కార్యక్రమాల అమలు తీరును, సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఉదాత్తమైన ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఇల్లు మంజూరైన లబ్ది దారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. నిర్మాణ పనులు (మిగతా 2లో)



## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి ఆదేశించిన పలు అంశాలపై సమీక్ష

# సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సోమవారం జుక్కల్ లో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదేశించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులతో జుక్కల్ లో రాష్ట్ర మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై ఆదేశాలను జారీ చేసినారని వాటిని ఆయా శాఖల ద్వారా 15 రోజుల్లోగా కార్యాచరణలోకి తీసుకురావాలని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కొరకు జిల్లాలో అదనంగా అవసరమైన సబ్ స్టేషన్ల మంజూరి కొరకు ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. జుక్కల్ నియోజకవర్గంలో ఎక్కడ త్రాగు నీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అదనపు త్రాగునీటి వనరుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇని ఆదేశించారు. అటవీ ప్రాంతాలగుండా మిషన్ భగీరథ త్రాగునీటి పైప్ లైన్ వేసేందుకు అటవీ శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అటవీ చట్టాల ప్రకారం చర్యలు (మిగతా 2లో)

# బోనమెత్తిన పోచారం

**సూర్య- బాన్సువాడరూరల్**

ఆషాఢ మాసం పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ రహదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సతి సమేతంగా బోనమెత్తారు. బాన్సువాడ మండలంలోని పోచారం స్వగ్రామైన పోచారం గ్రామంలో మంగళవారం పోచారం సతీమణి పుష్పతో కలిసి బోనం ఎత్తుకుని గ్రామదేవత శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో బోనం సమర్పించారు. కార్యక్రమంలో పోచారం సోదరుడు పోచారం శంభు రెడ్డి, సతీమణి ప్రేమల, బాన్సువాడ మండల నాయకులు పండగ సంబరాల్లో పాలుపంచుకున్నారు.





## స్థల సేకరణలో

# జాప్యాన్ని నివారించాలి

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజోపయోగ పనుల కోసం అవసరమైన స్థల సేకరణలో జాప్యానికి తావులేకుండా ఆయా శాఖల అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్సు హాల్లో మంగళవారం స్థల సేకరణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గత వారం నిర్వహించిన సమీక్ష సందర్భంగా తీసుకున్న నిర్ణయాల అమలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. రోడ్ల నిర్మాణాలు, విస్తరణతో పాటు నూతన విద్యా సంస్థలు, వసతి గృహాలు, వైద్య శాలలు, మహిళా శక్తి భవనాలు వంటి వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను సకాలంలో అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని, ఇతర శాఖలతో సంప్రదింపులు జరుపుతూ త్వరితగతిన స్థల సేకరణ ప్రక్రియ (మిగతా 2లో)

## మెగా వైద్య శిబిరం ను పోలీస్ సిబ్బంది

# సద్వినియోగపర్చుకోవాలి

### - మందులు వాడేకంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది

### - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి...

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు "మెగా వైద్య శిబిరం" ను పోలీస్ శాఖ ఆధ్వర్యం మల్లారెడ్డి, నారాయణ హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో " ఈ కార్యాక్రమం నిర్వహించగా లిముఖ్య అతిధులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హాజరుకావడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మెగా వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భముగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు విధులు నిర్వహణలో ఉండటం (మిగతా 2లో)






# బోధన్ మున్సిపల్ పరిధిలో పథకాల అమలు తీరుపై కలెక్టర్ సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి)**

చేపట్టే విషయంలో లబ్దిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, లబ్దిదారులకు అవసరమైన తోడ్పాటును అందించాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని వారికి మెప్మా ద్వారా రుణాలు ఇప్పించాలని, వాటిని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం వినియోగించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి ఇళ్ళ నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. చిత్తశుద్ధితో కృషిచేస్తూ, లబ్దిదారులకు ప్రోత్సాహం అందిస్తే తప్పనిసరిగా వారు ఇల్లు నిర్మాణం కోసం ముందుకు వస్తారని సూచించారు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి దశల వారీగా రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, అంతేకాకుండా ఉచితంగా ఇసుక సరఫరా, డ్వాక్రా, మెప్మా ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుండడం వంటి అంశాలను వివరిస్తూ లబ్దిదారులు ఇల్లు నిర్మించుకునేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ సంకల్పం నెరవేరేందుకు దోహదపడాలని కలెక్టర్ సూచించారు. ఆయా వార్డులలో నెలకొని ఉన్న పరిస్థితులపై వార్డు ఆఫీసర్లకు పూర్తి అవగాహన ఉండాలని, అప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయగలుగుతారని అన్నారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి మించి మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను, ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా టైఫాయిడ్, మలేరియా, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన ప్రొసీడింగ్ లు అందించాలని, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ బోధన్ పట్టణంలోని పాండుఫారం తర్ఫాను సందర్శించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ళను నిర్మించుకోవాలని, అవసరమైన తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# మెగా వైద్య శిబిరం ను పోలీస్ సిబ్బంది సద్వినియోగపర్చుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ,ఆరోగ్యం పై అవగాహన ఎంతో ముఖ్యమనియు, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయని, అట్టి వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్నిరకాల ఆహర పదార్థలలో కల్తీ చాలా గలదని, కొన్ని వ్యాదులకు గతంలో వైద్యం అందుబాటు లో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు అందుబాటులో గలవని, ప్రత్యేకంగా ,ఆర్.బి.ఎస్, కంటి పరీక్ష, ఇ.సి.జి. 2డి ఈకో, క్యాన్సర్ స్క్రిన్నింగ్, బిపి, షుగర్, మొదలగు వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, మనకు అందించే అందుబాటులో గల ఆరోగ్య భద్రతను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ సంవత్సరం ఒక్కసారై నను ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించవలెను. మందులు వాడేదానికంటే ముందు జాగ్రతలు తీసుకోవడం మంచిదని అన్నారు. ఇలాంటి క్యాంప్ ల ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని, ఈ క్యాంప్ నేడు ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వాహిస్తారని దీనిని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గల సిబ్బంది / పోలీస్ కార్యలయం సిబ్బంది / పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది / హెూమ్ గార్డ్సు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) రామ్ చందర్ రావు , నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఎ.సి.పిలు రాజా వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ (అడ్మిన్ ), శేఖర్ బాబు ( ఎమ్.టి.ఓ ). తిరుపతి ( వెల్ఫేర్ ), సతీష్ (హెూమ్ గార్డ్సు) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా? సరళ, మరియు డాక్టర్లు సుధాకర్ రావ్ ( సీనియర్ కార్డియాక్ సర్జన్ ) చంద్ర మోహన్ ( కార్డియాలాజిస్ట్ ) , ( వంశీ ( జనరల్ ఫిజీసియన్ ) , అఫ్రిన్ ( గైనకొలెజిస్ట్) , నిఖిత (అన్ కలజీస్ట్ ) , షాహాభాజ్ హైమద్ ( ఆర్థో పెడిక్ ), జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**సూర్య బాల్కొండ:**

బాల్కొండ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సంబరాల కార్యక్రమానికి జిల్లా నుండి డిపిఎం పెన్షన్స్ రాజేశ్వర్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్ర˜మాన్ని ఉద్దేశించి డిపిఎం సార్ ప్రతి మహిళలు కూడా గవర్నమెంట్ చేపట్టే లబ్ధి కార్యక్రమాలకు అర్హులు కావాలంటే సంఘాల్లో జాయిన్ కావాలని గ్రామాల్లో ఉండే ప్రతి మహిళ కూడా సంఘాల్లోకి రావాలని అందరు కూడా గవర్నమెంట్ చేపడుతున్న లబ్ధి కార్యక్రమాలు అందుక ˜వాలని సూహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ద్వార లబ్ధి పొంది అభివృద్ధి చెందిన వారిని శాలువాతో సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజేశ్వర్ ఏపీఎం గంగాధర్ పుప్పాల, సీసీలు విజయలక్ష్మి ,నవీన్ ,సుష్మ ,సరళ ,సమాఖ్య అకౌంటెంట్ యుగంధర్ గ్రామ సంఘాల అధ్యక్షురాలు అదేవిధంగా గ్రామ సంఘం సిఎ లు పాల్గొనడం జరిగింది.






## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**

కార్మిక రంగ సమస్యలపై నేడు బుధవారం నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని, టియుసిఐ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు భూషణం, బాలరాజు, జావిద్, నరేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి ఆదేశించిన పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

ఆదేశించారు.

జుక్కల్ కమిటీ హెల్త్ సెంటర్ లో ప్రజల ఆరోగ్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు మరియు ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అటవీ భూములలో 159 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయా గ్రామాల్లోకి గ్రామసభలు నిర్వహించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. పెద్దకొడ్పగల్, పిట్లం మండలాలలో అధికారులు జొన్న పంట వివరాలను వాస్తవానికి విరుద్ధంగా నమోదు చేశారని తద్వారా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతాయని ఆరోపణలు వస్తున్నందున దానిపైన విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ , జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, పిడి హౌసింగ్ విజయ్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, డిటిడిఓ సతీష్ యాదవ్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, ఇఇ ఆర్డబ్ల్యూఎస్ రమేష్, మిషన్ భగీరథ ఈఈ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

**సూర్య కామారెడ్డి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ మహానేత చిత్రపటానికి నియోజకవర్గ నాయకులతో కలిసి నివాళులు అర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు . ఈ సందర్భంగా వారు అందించిన సంక్షేమ, అభివృద్ధి పనులను, సేవలను గుర్తు చేసుకున్నారు..



ఎమ్మెల్యే నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో.. ఈరోజు ప్రజలు తమ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చేందుకు క్యాంపు కార్యాలయానికి తరలి వస్తున్నారు.. అక్కడికి విచ్చేసిన ప్రజల నుండి ధరఖాస్తులు తీసుకొని వారి సమస్యలు వింటూ.. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తూ సాధ్యమైనంతవరకు వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సాధారణ తనిఖీలో భాగంగా ఈ.వి. ఎం. గోదామును పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.



భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఈ.వి.ఎం. గోదామును సందర్శించి సిసి కెమెరా ను మరియు ఇతర భద్రత అంశాలను పాటిశీలించి సాధారణ తనిఖీలో భాగంగా ఈ రోజు ఇవిఎం గోదాంను తనిఖీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనీల్ నాయబ్ తహసీల్దార్ , తదితరులు ఉన్నారు.

## స్థల సేకరణలో జాప్యాన్ని నివారించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఎంపిక చేసే స్థలాలు ఆయా అవసరాలకు అనువైనవిగా, ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థల సేకరణలో పరిహారం ఖరారైన వాటికి సంబంధించి చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభం

**సూర్య మోర్తాడ్**

ఈనెల 4న రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాలువలో పూడికతీత పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దృష్టికి రైతులు సమస్యను తేవడమే తరువాయిగా వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి జెసిబి తో పనులు ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోర్తాడ్ మండలం పరిధి గాండ్ల పెట్ గ్రామానికి చెందిన కొందరు రైతులు మానాల మోహన్ రెడ్డికి కాలువలో పూడిక నిండి వరి పంటలకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులచే పరిశీలించిన అనంతరం వాస్తవాలు తెలుసుకొని,




పూడికతీత పనులను ప్రారంభించేలా ఆదేశించారు. దీంతో రైతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. గత కొన్ని ఏళ్లుగా మా సమస్యపై స్పందించని ప్రజాప్రతినిధులు, అధికారులు, అంతంత పరిచయం ఉన్న మానాల మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, ఏకంగా పనులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గ్రామ రైతులు చెబుతున్నారు. మా పంటలను కాపాడటానికి మాకు సహకరించిన మోహన్ రెడ్డి సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని రైతులు కొనియాడారు. పరిశీలన బృందానికి సైతం రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాలువలో మట్టి తొలగించే పరిశీలన బృందంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గిర్మాజి గోపి, పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్, గాండ్ల పెట్ గ్రామ అధ్యక్షులు సాయిరాం, సంజీవ్, అశోక్, గంగా ప్రసాద్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు జయరాజ్, ఉపాధ్యక్షులు కాశన్న, సభ్యులు గంగన్న, వెంకటేష్, సుభాష్, భూపతి, చిట్టి నరేష్, గుర్రం అశోక్, లు పాల్గొన్నారు.

# విశిష్ట గుర్తింపు సంఖ్యతోనే విశేషమైన సౌకర్యాలు

**- మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**

కేంద్ర ప్రభుత్వం రైతులకు అందచేస్తున్న అనేక వ్యవసాయ సంక్షేమ పథకాలలో లబ్ది పొందాలంటే విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతీ రైతు కలిగివుండాలని, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ అన్నారు. మోర్తాడ్ మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని కోరారు. ఈ క్రమంలోనే తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబర్ ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబర్



అందజేయాల్సి ఉంటుందని, సంబందిత రైతు మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలని వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి, ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుందని, కావున రైతులందరు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందాలని కోరారు. ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్, సమ్మన్ నిధి, ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన, వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరమని రాబోయే 20 వ విడత పీఎం కిసాన్ సమ్మన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరని ఈ విషయాన్ని రైతులు గుర్తించుకోవాలని కోరారు . మండలం లోని మొత్తం 8536 రైతులు వుండగా, ఇప్పటి వరకు 4257 మంది రైతులు నమోదు చేసుకున్నారని, మిగిలిన రైతులు కూడా తప్పనిసరిగా వెంటనే వారి వివరాలు అందించి నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, లక్ పతి రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు

**- విద్యుత్ శాఖ ఎస్ సి**



**సూర్య రెంజల్**

మండలంలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకై మూడు ట్రాన్స్ఫార్మర్లను బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారి రవీందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో మూడు నూతనంగా ఏర్పాటుచేసిన బ్రేకర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండలంలోని వినియోగదారులకు, రైతులకు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకే నూతనంగా సుమారు 30 లక్షలకు పైగా నిధులతో బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని నీలా, దండిగుట్ట, రెంజల్ సబ్ స్టేషన్ లలో కలిపి బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డిఇ వెంకటరమణ, డిఇ ముక్తర్, ఏడి తోట రాజశేఖర్, టెక్నికల్ ఏఈ సుష్మిత, ఏఈ మాగ్దుమ్, లైన్ ఇన్స్పెక్టర్ గోపీచంద్, లైన్మెన్లు అశోక్, శ్రీనివాస్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైలు కింద పడి ఆత్మ హత్య

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న గూడ్స్ రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడని నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ హరి కృష్ణ తెలిపారు. మృతుడి వయసు 35 సంవత్సరాలు ఉంటుందని సోమవారం తెల్లవారు జామున అర్మూర్, మోర్తాడ్, రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలపై పడుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డడని చెప్పారు. రైల్వే ఎసై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కన్నారు

## గాంధీ గంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సమస్యలు పరిష్కరించాలి



**ఇందూర్ సూర్య**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధీనంలోనే గాంధీ గంజ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగంగా రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వై. ఓ మయ్య మాట్లాడుతూ గాంధీ గంజిలో రిటైల్ కూరగాయల వర్తకులకు కూరగాయల అమ్మకానికి అనుగుణంగా నూతన షెడ్డు నిర్మించి ఇవ్వాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, మార్కెట్ యార్డు రికార్డులో పేర్లు నమోదు చేసి అద్దె వసూలు చేయాలని, వర్షాకాలంలో మార్కెట్ యార్డులో మురుగునీరు సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ వ్యాపారస్తులు కూరగాయల వార్తలకుల దగ్గర వసూలు చేస్తున్న అక్రమ డబ్బులు వసూళ్లను ఆపాలని, గాంధీ గంజ్ లోపల మార్కెట్ యార్డ్ పరిసరాలు చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని తదితర డిమాండ్లపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ ముప్పగంగా రెడ్డి గారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ రిటైల్ వర్తకుల సంఘం అధ్యక్షులు బి. లింగం, ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, నాయకులు సత్యనారాయణ, సలీం, గోవర్ధన్ ,సాయిలు, పరశు రాం తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**సూర్య రెంజల్**



మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని వీరన్న గుట్ట ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు వీధి పాలన పడుతున్నయన్నారు. నేటితరం యువతి,యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని, గుడ్ టచ్ బాడ్ టచ్ గుర్తుతెలియని వ్యక్తుల జాగ్రత్త ఉండాలని, ఇవిటిజింగ్, సెల్ ఫోన్ యాప్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్మూలన చేసేందుకై సమాచారాన్ని పోలీసు శాఖకు తెలిపినట్లయితే, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు, జలసాలకు అలవాటు పడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, ఎస్ఐ, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి**

**సూర్య రెంజల్**



పాఠశాలను విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులతో ఆయన మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైనటువంటి మరియు రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడి విద్య బోధన విధి విధానంపై అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతిలో విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఆయన వెంట ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్, ఉపాధ్యాయులు గంగాధర్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**-బోధన్ ఎసిపి శ్రీనివాస్**

**సూర్య రెంజల్**



వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని బోధన్ ఎసిపి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలం లోని తాడిబిలోలీ గ్రామ ప్రజలకు, ఆటో డ్రైవర్లకు రెంజల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ద్విచక్ర మరియు వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్లను తప్పనిసరి గా ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాల ను నడిపితే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. సెల్ఫోన్లను మాట్లాడుతూ వాహనాలను నడపవద్దన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## త్యాచారం కేసులో రిమాండ్

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలం లోని ముదక్ పల్లి గ్రామానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో లోబర్చుకొని గర్భం దాల్చిన తర్వాత ముఖం చాటేసిన స్థానిక యువకుడు అస్మాత్ ఖాన్ పై బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. యువకుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేసి సోమవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఎచ్ వో సుస్మిత తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ రోహిత్

**సూర్య నిజాంసాగర్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ అన్నారు.మంగళవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు.ఇటీవల గ్రామంలో ఓ బాలుడికి డెంగ్యూ వ్యాధి రావడంతో ఆ బాలుడికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించగా ఆ బాలుడు పూర్తిగా కోలుకున్నాడు.డాక్టర్ రోహిత్ వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రజలకు ఎవరికైనా జ్వరము లక్షణాలు ఉన్నాయా అని తెలుసుకుంటూ గ్రామంలో తిరిగారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు సలహాలు సూచనలు చేశారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా



ఉండేందుకు ఇండ్ల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్ల చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. మురికి నీటిలో దోమలు వృద్ధి చెంది ప్రజలకు కాటు వేయడం వల్ల వ్యాధులు వస్తాయన్నారు.ఎవరికైనా జ్వరం వచ్చి తగ్గకపోతే వెంటనే నిజాంసాగర్ ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరం వస్తే తగ్గిపోతుందని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, వ్యాధులు తగ్గించేందుకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీడీవో గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, కారోబార్ విటల్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, ఏఎన్ఎంలు శిరీష, లక్ష్మి, ఆశా వర్కర్ సావిత్రి లు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య

**సూర్య నిజాంసాగర్**



పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని అచ్చంపేట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య అన్నారు. మంగళవారం అచ్చంపేట్ మోడల్ స్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపాలని, పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి తిరిగి వచ్చాక వారితో హోం వర్క్ పూర్తి చేయించాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం 9.10 తరగతుల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు జరుగుతున్నాయన్నారు.పాఠశాలలో గత విద్యా సంవత్సరం పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధిస్తున్నారన్నారు.మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేస్తున్నారన్నారు.పాఠశాలలో ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటే కార్యక్రమం చేస్తామన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ సాయిబాబ, ఉపాధ్యాయులు రవీందర్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య ఏర్గట్ల**



ఏర్గట్ల నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన ఎస్సై పడాల రాజేశ్వర్ ను ఏర్గట్ల మండల బిఆర్ఎస్ నాయకులు శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. వారికి శాంతి భద్రత విషయంలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పూర్ణానందం,ఏర్గట్ల మాజీ ఎంపిటిసి జక్కని మధు, తాళ్ల రాంపూర్ మాజీ సర్పంచ్ భాను ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు బద్దం శ్రీనివాస్, సింగసారం గంగారం, జైనోద్దీన్, లక్కం నరసయ్య, మారు నరేష్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ఆగస్టు 3న టీటీసీ పరీక్షలు

**సూర్య - మోపాల్**

టెక్నీకల్ టీచర్స్ సర్టిఫికెట్ (టీటీసీ )లోయర్ గ్రేడ్ థియరీ పరీక్షలు ఆగస్టు 3న నిర్వహిస్తున్నట్లు డీఈవో అశోక్ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. హాల్ టికెట్లు వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకొని, సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూసించారు. సందేహాల నివృత్తికి డీఈవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ప్రజలని అప్రమత్తం చేయండి

**- డి ఎల్ పి ఓ శివరామకృష్ణ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**



వాతావరణ పరిస్థితులు మారు తున్నందువల్ల, అనారోగ్య పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని, దీని విషయంలో ప్రజల్ని చైతన్య పరచాలని, డి ఎల్ పి ఓ శివరామకృష్ణ అన్నారు. మంగళవారం మోర్తాడ్ గ్రామపంచాయతీలో సిబ్బందితో ఆయన మాట్లాడారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉందని, దోమల వ్యాప్తిని అడ్డుకునే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీరు నిలువ ఉండకుండా చూడాలని, దీని విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీ కి వెళ్లి పరిశీలించారు. కాలనీవాసుల ఇళ్ల నుండి మురుగునీరు వచ్చి పంట పొలాల్లో కలుస్తుందని, దీనివల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో ఆయన పరిసర ప్రాంతాలను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిస్థితిని అధిగమించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు, ఇంకా అర్హులు ఎవరైనా మిగిలి ఉన్నారా, అని గ్రామ పంచాయతీ సెక్రెటరీ సైఫుద్దీన్ ను అడిగి తెలుసుకున్నారు. దీని విషయంలో పూర్తి వివరాలు అందజేయాలని సెక్రెటరీ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని తిరుమల, ఎంపీ ఓ శ్రీధర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సైఫుద్దీన్ తోపాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి



**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రజల్లో స్థిరస్థాయిగా గుండెల్లో నిలిచిపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, నరేందర్, రమణ, చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మత్స్య రైతు అవగాహన సదస్సుకు హాజరు కావాలి

**-మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్ ముదిరాజ్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఈనెల 10 న జాతీయ స్థాయి మత్స రైతు అవగాహన సదస్సుకు మత్సకారులందరు హాజరుకావాలని లింగంపేట్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు,మత్స్యశాఖ సబ్సిడీ, రైతు బీమా పథకాలు లాంటి తదితర అంశాలపై అవగాహన కల్పించ డానికి మత్స్య రంగంలో అపర అనుభవం కలిగిన మత్స్యశాఖ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతు న్నారని పేర్కొన్నారు. వీరితోపాటు అతిథులుగా మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్,రాష్ట్ర జివిస్ రమేష్ ముది రాజ్,జిల్లా నాయకుడు సాయిబాబా ముదిరాజ్ లు వస్తున్నట్లు ఆయన తెలిపారు. సకాలంలో ప్రతి ఒక్క సభ్యుడు హాజరై మచ్చ రైతు అవగాహన సదస్సును విజయం వంతం చేయాలని ఆయన కోరారు.

## తిప్పాపూర్ అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ అయ్యప్ప సేవా సంఘ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వీరమల్లు శ్రీనివాస్, అధ్యక్షుడిగా ఏనుగు రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుంట నర్సారెడ్డి, కోశాధికారిగా వంగేటి భాస్కర్ రెడ్డి, సెక్రటరీగా వీరమల్లు శ్రీనివాసులు, సలహాదారులుగా ఏనుగు బాపురెడ్డి, అంజాగౌడ్, రంగా రవీందర్ గౌడ్, దాయారి సాయి రెడ్డి, తిరుపారి భీమ్ రెడ్డి,బోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కొండ సాయిలు, పైడి నరేందర్ రెడ్డి, వంగేటి నర్సారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన సభ్యులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు

## కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి

**-ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ప్రముఖ కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే గ్రామాలలో ప్రజలందరూ కుల మతాలకతీతంగా ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రామాలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెపు శ్రీనివాస్ రెడ్డి రెండు లక్షల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గూడెపు శ్రీనివాస్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర రప్ప, రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు నాగర్తి చిన్న భూమ్ రెడ్డి, కొండల్ రెడ్డి, వల్లపు శశి కుమార్, నాగర్తి మల్లారెడ్డి, నాగర్తి భాస్కర్ రెడ్డి ఉన్నారు.

# వైయస్సార్ పథకాలను కొనసాగిస్తున్నాం

**సూర్య- బిక్కనూర్**



స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి చెప్పారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా, మండల కేంద్రంలోని స్థానిక వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, నీల ఆంజనేయులు, తక్కల్ల బాపురెడ్డి, అంకం రాజు, సాజిద్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలి ఎంపిడిఓ

**సూర్య నిజాంసాగర్**



గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలని ఎంపిడిఓ గంగాధర్ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో తిరుగుతూ మురికి కాలువలను పరిశీలించారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, పైప్ లైన్లకు లీకేజీలు లేకుండా చూసుకోవాలని, వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ కు సూచించారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేసే పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్, కరోబార్ విట్టల్ గౌడ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి!

**సూర్య బాల్కొండ /ముప్కాల్**




కార్మికుల పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం అమలు, కార్మికుల కు కనీస వేతనం 26000 వేల రూపాయలను యివ్వాలని, 8గంటల పని విధానమే యదావి ధంగా కొనసాగించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామపం చాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు కార్మికులకు పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు నరాటి లక్ష్మన్, స్థానిక నాయకులు పోశెట్టి, రాము, మల్లేష్, ఆడేలి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన నూతన లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు



**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించేటువంటి కంటి వైద్య శిబిరాన్ని నూతనంగా ఎన్నికైనటువంటి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతలే రమేష్ ఆధ్వర్యంలో కమిటీ సందర్శించారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందుతున్నటువంటి కంటి సేవలను కమిటీకి నూతన అధ్యక్షుడు సీతాల రమేష్ సభ్యులకు తెలియజేశాడు. ప్రతి ఒక్కరూ ప్రతి మంగళవారం నిర్వహించేటువంటి కంటికి సంబంధించినటువంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, సీనియర్ లయన్స్ రషీద్, సంతోష్ గుప్తా, కిషోర్, సాయి కృష్ణ, వైద్యాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గెల్లి పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణి

**సూర్య బోధన్ రూరల్**



బస్వాపూర్ గ్రామ వాస్తవ్యులు ముమ్మలనేని రాజశేఖర్ సేవా దృక్పథంతో సాలురా మండలం తగ్గెల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేశారు. 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించిన రాజశేఖర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనరాజ్ అభినందించారు .విద్యార్థుల తరపున గ్రామ పెద్దలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్,కస్తూరి,విజయలక్ష్మి,పాఠశాల ఏఏపీ చైర్మన్ లక్ష్మి,గ్రామ పెద్దలు అశోక్,దేవా రావు,విట్టల్,అంబదాస్,విడిసి చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంపదను పెంచేందుకు వన మహోత్సవాన్ని ప్రారంభించిందని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండలం లోని రామేశ్వర్ పల్లి గ్రామ శివారులో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,ఎక్సైజ్ సీఐ మధుసూదన్ రావు,గౌడ సంఘ ప్రతినిధులు అనంత్ గౌడ్,వినోద్ గౌడ్, గ్రామ విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి,ఏ.ఏం.సి డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుళ్లు,పంచాయతీ సెక్రెటరీ శ్యామ్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి మున్నూరు కాపు అధ్యక్షుడిని శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే మదన్ మోహన్..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నియమితులైన గాదె తిరుపతిని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అభినందించారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గాదె తిరుపతి ఎమ్మెల్యే మదన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గాదే తిరుపతి నీ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పేషెటి లక్ష్మీనారాయణ జక్కుల సంతోష్ పాల్గొన్నారు.

### నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ కు ఇద్దరు నూతన ఎఎస్సై ల నియమకం.

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు మంగళవారం నూతనంగా ఇద్దరు ఎఎస్సై లు నియామకం అయినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఇదివరకు విధులు నిర్వహించిన ఎఎస్సై లు పదోన్నతి పై బదిలీ అయి వెళ్లారు. దీంతో వారి స్థానంలో జిల్లా ఎస్పీ నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు కరీంనగర్ జిల్లా కమిషనరేట్ కార్యాలయంలో పనిచేసిన మధుసూదన్, శంకరయ్య లను ఎఎస్సై లు గా నియమించారు. దీంతో ఎఎస్సై లు పదవి బాధ్యతలు స్వీకరించారు.

## వేల్పూర్ లో ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ

**సూర్య వేల్పూర్**



ఆ వేల్పూర్ మండల కేంద్రంలోని గీత కార్మికుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి మహిళలు ఘనంగా ఎదుర్కోలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ప్రతి ఏటా అమ్మవారికి గీత కార్మికుల ఆధ్వర్యంలో బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. పాడిపంటలు వృత్తి వ్యాపారం సమృద్ధిగా ఉండాలని ప్రతి ఏటా ఈ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో గీత కార్మికులు కుటుంబ సభ్యులు పిల్లలు ఉత్సాహవంతంగా పాల్గొన్నారు.

## నేడే తెవివి లో ఉద్యోగ మేళా

**సూర్య - మోపాల్**

నేడు తెలంగాణ విశ్వావిద్యాలయంలో కెమిస్ట్రీ విభాగం, గ్లోబల్ ఫార్మాస్యూట్రికల్ కంపెనీ "హెటారో "సంయుక్తంగా ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు కెమిస్ట్రీ విభాగాధిపతి డా. సాయిలు తెలిపారు. రాత, మౌలిక పరీక్షలు నిర్వహించి, అర్యులైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామని చేప్పారు. యునివర్సిటీ పరిధిలో ఎమ్మేసి కెమిస్ట్రీ పూర్తి చేసిన వారితో పాటు ప్రస్తుతం చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు ఈ ఉద్యోగం మేళాకు హాజరు కావచ్చని ఆయన పేర్కన్నారు.

## నూతన ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల ఎస్సైగా నూతన ఎస్సై శైలేందర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బాల్కొండ పట్టణ కాంగ్రెస్ సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై శైలేందర్ ను మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తౌట్ అరవింద్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వివేక్ విక్కీ, నాయకులు యూనుస్,కుందారం శ్రీనివాస్, సంతోష్ గౌడ్,పిట్ల తేజ, గోపు ఉషన్న,సన్నిత్ యాదవ్,వినేష్, నవీన్ కుమార్, సయ్యద్ ఇంతియాజ్,షేరు,తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి కార్యాలయంలో మహిళలకు వైద్య పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు దివ్య ఆధ్వర్యంలో మహిళా సమైక్య సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులు, అనీమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఆరోగ్య సూపర్వైజర్ సువర్ణ, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

### ఇల్లు కోల్పోయిన బాధితుడికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ, బిజెపి నాయకులు పెద్దిడ్ల నర్సింలు నూతనంగా నిర్మించుకుంటున్న ఇల్లు వివాదాస్పదమై కూల్చివేసిన సంగతి తెలిసి మంగళవారం నాడు బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి మల్కాపూర్ గ్రామానికి వెళ్లి బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. కూల్చివేసిన ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బిజెపిపార్టీ కార్యకర్తలు అంతా తోడై నరసింహులు ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం చేస్తామన్నారు.నర్సింలు కు జరిగిన అన్యాయం గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, ఆక్రమణ రుజువు కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు రాజులు, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, భాగయ్య, కుసులకంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి ప్యాడి కొనుగోలు కేంద్రాలు బ్యాంకు లింకేజీ టార్గెట్ 100% పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరామహిళా శక్తిలో భాగంగా కామారెడ్డి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం మంగళవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తిలో భాగంగా ప్రతి 18 సంవత్సరాలు నిండిన మహిళ సంఘం నందు సభ్యత్వం తీసుకోవాలి తీసుకునేలా సిబ్బంది చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్యాడి కొనుగోలు కేంద్రాలు ఈసారి బాగా చేశారు. ఇక ముందు



కొనుగోలు కేంద్రాలు పెరుగుతాయి ఇంకా బాగా పనిచేయాలని తెలియజేశారు ముఖ్యంగా బ్యాంకు లింకేజీ టార్గెట్ ను 100% పూర్తి చేయాలని సూచించారు. మరియు డ్రోన్ ఏర్పాటు చేసుకొని వ్యవసాయ సంబంధ ఎరువులు మరియు పురుగు మందులు పిచికారు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణం మండల సమాఖ్య వారు పర్యవేక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, డిఆర్డిఒ సురేందర్, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, డిపిఎం ఫైనాన్స్ రాజయ్య, ఎంపీడీవో ఎఫ్సిబా, మండల సమాఖ్య ఏపీఎం మోహిజ్, సీసీలు విశ్వనాథం, అంజాగౌడ్, స్వరూప, సంజీవులు, వివో ఏలు మండల సమాఖ్య పాలకవర్గం అధ్యక్షులు గోదావరి, కార్యదర్శి సరస్వతి, కోశాధికారి పూజా, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక ZPHS INC కామారెడ్డి పాఠశాలను ఆకస్మిక సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో వారు చదువుతున్న విధానం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కలిపిస్తున్న మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, MDMపై విద్యార్థులతో చర్చించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులందరికీ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని మధ్యాహ్న భోజనం ఏజెన్సీని ఆదేశించడం జరిగింది. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా పాఠశాలలో విద్యార్థులందరికీ అన్ని



రకాల మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకి ఏకరూప దుస్తులలో వచ్చే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగింది. పాఠశాలలో ప్రతి విద్యార్థి ఏక్ పెడ్ మా కె నామ్ అనే కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటాలని ఆ చెట్టును సంరక్షించే బాధ్యత ఆ విద్యార్థి తీసుకోవాలని ఆ చెట్టుకు ప్రతిరోజు నీళ్లు పోసి దాని రక్షణ బాధ్యత ఆ విద్యార్థి పూర్తిగా తీసుకోవాలని సూచించడం జరిగింది. సెలవులో వెళ్లే ఉపాధ్యాయులు ముందస్తుగా ప్రధానోపాధ్యాయులు అనుమతి తీసుకోవాలని సూచించడం జరిగింది. విద్యార్థులందరికీ రెండవ జత యూనిఫామ్ పంపిణీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, రాజు మున్సిపల్ కమిషనర్, రాజేందర్ రెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, తిరుమల ప్రసాద్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, మండల విద్యాధికారి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి లోఘనంగా బురుజు మైసమ్మ బోనాల పండగ..!

**-పాల్గొన్న మాజీ ఏఎంసీ చెర్మెన్ వెంకట్రాంరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముదిరాజుల ఆధ్వర్యంలో నిర్వహి ంచిన బోనాల పండుగ వేడుకల్లో మంగళ వారం మాజీ ఏఎంసీ చెర్మన్ వెంకట్రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ , తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లారెడ్డి ముదిరాజ్ సభ్యులతో బురుజు మైసమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పిల్ల జెల్ల చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు పీఏసీఎస్ వైస్ చెర్మెన్ ప్రశాంత్ గౌడ్. శ్రీనివాస్ రెడ్డి. సుఖేందర్ రెడ్డి. ముదిరాజ్ కులస్తులు కొండం గారి రాములు సంగయ్య, పోచయ్య భూమయ్య, బాలేష్, కిష్టయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### బోనాల పండుగ ఆహ్వాన పత్రిక ను ఎమ్మెల్యే మదన్ మోహన్ కు

## అందించిన పట్టణ అధ్యక్షుడు పాఠకులవినోద్ గౌడ్



**సూర్య ఎల్లారెడ్డి**

హైదరబాద్ లోని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్వగృహంలో మంగళవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో తిరుపతిని ఈనెల13న జరిగే బోనాల పడుగకు హాజరు కావాలని కోరు తూ ఆహ్వాన పత్రికను అందించారు .అందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా స్పందిస్తూ తప్పక వస్తానని మాట ఇవ్వటంతో ఎలాంటి పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

## జిల్లాకు 19.38 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



కామారెడ్డి జిల్లాలోని 17వేల మహి ళా సంఘా లకు 19 . 38 కోట్ల రూపా యల వడ్డీ లేని రుణాలు మంజూ రైనట్లు జిల్లా డి ఆర్ డి ఓ సురేందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాల యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మండల మహిళా సమాఖ్య సభ్యులతో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో 2024 ఏప్రిల్ నుండి 2024 సెప్టెంబర్ వరకు ఒక లక్ష 78 వేల మంది మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. వడ్డీ లేని మంజూరు కావడంతో మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్, పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామాలలో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి బాపూజీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో 1 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ పవర్ ప్లాంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసేందుకు నాగిరెడ్డిపేట మండలం తో పాటు నస్రుల్లాబాద్ మండలంలో ఒక కోటి రూపాయల వ్యయం చొప్పున స్థలాల ను పరిశీలి స్తున్నట్లు ఆయన తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10,000 మొక్కల పెంపకానికి లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భిక్నూరు మండల ంలోని తెలంగాణ యూనివర్సిటీ పరిధి లోని దక్షిణ ప్రాంగణం ప్రాంతంలో ఒకే రోజు ఒకే స్థలంలో 30 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ డీవో ప్రభాకర్ చారి, ఏటీఎం జగదీష్ కుమార్, సీసీలు దత్తు, నారాయణ, రమేష్, రషీద్, శ్రీనివాస్ రెడ్డి, అకౌంటెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి

**- ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల మహిళా సమాఖ్య భవనంలో ఇందిరా మహిళా శక్తి సంబరా లను మంగళవారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఏపీఎం అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు జూలై 7వ, జిల్లా స్థాయిలో 8వ, మండల స్థాయిలో 9వ, గ్రామ స్థాయిలో 10 నుండి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి వారోత్సవాలలో సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్పించడం, కొత్త గ్రూపులు ఏర్పాటు చేయడం, వృద్ధాప్య సంఘాలు, కిషోర బాలికల సంఘాలు, అక్షర లక్ష్మీ, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి లోన్లు, ఎంటర్ప్రైజెస్, కార్యక్రమాలతో పాటు గత సంవత్సరం సాధించిన ప్రగతి ఈ సంవత్సరం సాధించవలసిన ప్రగతి గురించి మరియు రాబోయే కాలంలో ప్రగతి సాధించుటకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని అన్నారు. బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని ఋణాలు, లోన్ బీమా, ప్రమాద బీమా క్లెయిమ్ చెక్కుల పంపిణీ మరియు ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి అద్దెకివ్వడం, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ మొదలగు కార్యక్రమాలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల అధ్యక్షులు, వీవోఏలు, సీసీలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**-డీపీయం రాజయ్య**

**సూర్య,లింగంపేట్**



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించా లని డిపిఎం రాజయ్య అన్నారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రం లోని ఇందిరా క్రాంతి భవనంలో మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘానికి మూడు కొత్త సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వృద్ధుల సంఘం, వికలాంగుల సంఘం, కిషోర బాలికల సంఘం, ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించాలని తెలిపారు. మండల సమైక్యకు రైస్ మిల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆధునిక పద్ధతి డ్రోన్ ద్వారా పురుగు మందులు, ఎరువులు వేసుకోవాలని పేర్కొన్నారు. మహిళలు సామాజిక కార్యక్రమంలో భాగంగా రక్తహీనత పక్షులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల సమాఖ్య అధ్యక్షులు సులోచన, ఏంఎస్ఓబి సభ్యులు సీబీఓ ఆడిటర్ రామచంద్ర గౌడ్, ఏపిఎం శ్రీనివాస్, స్త్రీనిధి మేనేజర్ అమల, సీసీలు, అకౌంటెంట్ నరేందర్, వివోఏలు, వివో అధ్యక్షులు, సిబ్బంది రవి పాల్గొన్నారు.



### బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన

## విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపల్ తోట గాంధీ

**సూర్య,ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన ఐదుగురు విద్యార్థులను ప్రిన్సిపల్ తోట గాంధీ మంగళవారం సన్మానించారు. మోడల్ స్కూల్ 10వ తరగతి చదివి ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అయిన అంజలి, మానస, పింకీ బాయి, పావని, అక్షర లను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడల్ స్కూల్లో చదివిన విద్యార్థినిలు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, ప్రియదర్శిని ,లక్ష్మణ్ సింగ్ ,రాజశేఖర్, జహంగీర్ బలవంతరావు, విద్యా రమణ, తదితరులు పాల్గొన్నారు.

# 24వ జాతీయస్థాయి జూనియర్ వూషూ క్రీడా పోటీలలో
# పతకాలు సాధించిన తెలంగాణ వుషు క్రీడాకారులు

**సూర్య ఇందూర్:**
ఈ నెల 01 నుండి 06 తేదీ వరకు మన తెలంగాణ రాష్ట్రంలో వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం లో 24వ జూనియర్ జాతీయా స్థాయి వూషు క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మొత్తం 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు, 3 యూనిట్స్ లు కలిపి 1000 మంది క్రీడాకారులు పాల్గొనగా మన తెలంగాణ రాష్ట్రం నుండి 60 మంది వివిధ వయస్సు మరియు వివిధ బరువుల విభాగాలల్లో మన రాష్ట్ర క్రీడాకారులు పాల్గొని మొత్తం 25 పతకాలు సాధించారు, ఇందులో 1 బంగారు పతకం, 2 రాజత పతకాలు, 23 కాంశ్య పతకాలు సాధించారు.

ఈ పతకాలు సాధించిన క్రీడాకారులను స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ చైర్మన్ . శివ సేన రెడ్డి మరియు స్పోర్ట్స్ డైరెక్టర్ %ఎజ% మరియు %వీణ.ూా%. సోనీ భాలా దేవి మరియు వుషు అసోసియేషన్ అఫ్ ఇండియా %జజూా% సోహైల్ అహ్మద్ చేతుల మీదుగా పతకాలు అందుకొన్నట్లు తెలంగాణ వుషు కోచ్ మహమ్మద్ అవైస్, వేముల సతీష్, జావీద్ లు తెలుపారు.

ఈ 24వ జాతీయా స్థాయి వుషు క్రీడా పోటీలను అతితులుగా విచ్చేసినటువంటి తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ,




ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ పత్యేక్షంగా విక్షించారు. మరియు ఈ వుషు మర్శల్ ఆర్ట్స్ క్రీడా స్పోర్ట్స్ కోటా విభాగంలో ఎంతగానో ఉపయోగపడుతుందాని మరియు ఇప్పుడు ఉన్న సమాజంలో అమ్మాయిలకు ఆత్మ రక్షణ విద్యగా ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు.

**పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలు.**

1. % హాసిని - బంగారు పతకం,2. వెంకట్ రెడ్డి - రజత పతకం,3. %చీ%. వరుణ్ రెడ్డి - రజత పతకం,4. షేఖ్ ఆయన్ - కాంస్య పతకం 5. మొహమ్మద్ అబ్దుల్ ఉమేర్ - కాంస్య పతకం,6. కొండాపురం చర్విక్ తేజ - కాంస్య పతకం,7. సోహా తబస్సుం - కాంస్య పతకం,8. కె. లహరి - కాంస్య పతకం, 9. షేఖ్ ఆయన్ - కాంస్య పతకం,10. ఫారియా ఖానమ్ - కాంస్య పతకం11. ఆకాష్ తోమార్ - కాంస్య పతకం12. ఐనేని ఉజ్వల్ - కాంస్య పతకం13. యువికా తోమార్ - కాంస్య పతకం14. జి. పూజిత - కాంస్య పతకం15. పి. కార్తిక్ - కాంస్య పతకం16. కొండాపూరం చర్విక్ తేజ - కాంస్య పతకం17. %చీ%. వరుణ్ రెడ్డి - కాంస్య పతకం18. అంకిత్ భాంబు - కాంస్య పతకం19. కె. కిషోర్ - కాంస్య పతకం20. కె. లహరి - కాంస్య పతకం21. అనన్య - కాంస్య పతకం22. జి. శ్రీహంత్ - కాంస్య పతకం23. ఫారియా ఖానం - కాంస్య పతకం24. షేక్ ఆయాన్ - కాంస్య పతకం25. మహమూద్ అబ్దుల్ ఉమర్ - కాంస్య పతకం

ఈ కార్యక్రమంలో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులకు మరియు శిక్షకులకు, వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మెంబర్స్ షబ్బీర్, ముఖేష్ జీ, శంభు సేథ్, ఆరిఫ్, ఈ కార్యక్రమ విజయానికి ఎంతగానో కష్టపడి తమ వంతు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రా అధ్యక్షులు %ూ=% ప్రేమ్ రాజ్ , రాష్ట్ర జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఒమర్ తరుపున ప్రత్యేక అభినందనాలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కలిసిన బాన్సువాడ బిజెపి నేతలు..

**సూర్య -బాన్సువాడరూరల్.**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులురామచంద్ర రావునుబిజెపినాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన కలిసి పుష్పగుచ్చం అందించిశాలువాతో సత్కరించారు.మీనాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి మరింత బలపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బిజెపి నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. బాన్స్వాడ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగిరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శిశంకర్ గౌడ్అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్,చిదుర సాయిలు,బిజెపిపట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అందే చిరంజీవి. ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ ప్రసాద్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ గురుజ శివ శంకర్,బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం విజయవంతం చేయాలి.
## - డిఆర్ డి వో సురేందర్.

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవాన్ని విజయవంతం చేయ డానికి అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్ డీవో సురేందర్ కోరారు. ఆయన నాగిరెడ్డి పేట్ మండలంలోని ఐకెపి, ఎంపీడీవో, ఉపాధి హామీకార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. నాటిన మొక్కలన్ని బ్రతికిలా తగు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏపిఎం జగదీష్ , ఉపాధి హామీ ఏపీవో సాయిలు , మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంత,ఐకెపి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం సోహం అకాడమీ మరియు ఎల్ అండ్ టి ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లో రోబోటిక్స్ పై 50 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణానంతరం 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఎంపికైన విద్యార్థులకు రానున్న రోజుల్లో సిల్వర్ , గోల్డ్,డైమండ్ మరియు ప్లాటినం వంటి చాలెంజెస్ ఉంటాయని వీటిని సకాలంలో పూర్తి చేయాలని సోహం అకాడమీ మెంటర్ వర్షిత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ ప్రధానోపాధ్యాయురాలు సుజాత, అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్చార్జ ఉపాధ్యాయుడు తమ్మల రాజు, సైన్సు ఉపాధ్యాయులు సరిత,వృతివిద్య శిక్షకులు ప్రసన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలాల అధికారులకు నూతన ఓటరు ఎంపికపై అవగాహన సదస్సు.

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బీర్కూర్ మరియు నసురుల్లబాద్ మండలాల అధికారులకు ఓటరు జాబితా పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని ఆమె తెలిపారు. తద్వారా బూత్ లెవెల్ అధికారులకు రఘునందన్ రావు ఆధ్వర్యంలో ఆన్లైన్లో మార్పు చేర్పుల గురించి శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల తాహసిల్దార్ లు లతా, సువర్ణ డిప్యూటీ తాహసిల్దార్ లు రవికుమార్, బావయ్య, ఏ ఎస్ ఓ రమణ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పలు వార్డులలో హెల్త్ డిపార్ట్మెంట్ తో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ మహేష్ .

**సూర్య ఎల్లారెడ్డి**



వందరోజుల కార్యచరణలోభాగంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ ఆధ్వర్యంలో 9 వార్డ్ లోమంగళ వారం పర్యటించారు, తొమ్మిదో వార్డు లో సీజనల్ వ్యాధులు గురించి డోర్ టు డోర్ వివరించారు . తడి పొడి చెత్త అవగాహన కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బందిని వెంటబెట్టుకొని ఆయా వార్డులలో తిరిగి సీజనల్ వ్యాధులు గురించి పలు జాగ్రత్తలు సూచించారు అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వాటర్ సప్లై సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహన ఏర్పాట్లను పరిశీలించారు, ప్రతి కార్మికులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పలు సూచనలు చేశారు మునిసిపల్ కమిషనర్ వారి యొక్క భద్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ వార్డు అధికారులు సంతోష్ ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శేఖర్ జవాన్ మహేందర్ హెల్త్ సిబ్బంది సచిన్ ఆశా కార్యకర్తలు ఏఎన్ఎమ్స్ పాల్గొన్నారు

## మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబరాలు నిర్వహణ.

**సూర్య. బీర్కూర్**



బీర్కూర్ మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబరాలలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. డిపిఎం సాయిలు మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా మహిళలతో సంఘాలు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రత్యేకంగా వికలాంగుల సంఘాలు మరియు 60 సంవత్సరాలు పైబడిన వారికి పెద్దల సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూచించిందని మహిళలకు ఆదాయభివృద్ధి కొరకు వ్యాపారం చేయాలనుకుంటున్న సంఘ మహిళలకు బ్యాంకు ద్వారా తోడ్పాటు అందిస్తామని అంతేకాకుండా శ్రీనిధి ద్వారా రుణం మంజూరు చేయిస్తామని, ప్రమాద బీమా మరియు లోను బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. తదనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి ప్రతి ఒక్క సభ్యురాలు ఇంటిదగ్గర మొక్కలు నాటుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్ యాదవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సుభద్ర,సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

**సూర్య- నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాఘవేందర్ ను బిఆర్ఎస్ నేతలు సన్మానించారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఆయన కలిసి పుష్పగుచ్చము అందించిశాలువాతోసత్కరించారు. రాజకీయాలక తీతంగా విధులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నసురుల్లాబాద్ బి ఆర్ఎస్ నాయకులు.కూనింటి రామ్, నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, సాయికుమార్, వెంకన్న, సాయిలు,అల్లం రాములు, శ్రీనివాస్, శంకర్, రమేష్, మోసిన్, కుర్మా గంగారాం,అల్లం గంగారాం, రాజు, పోచయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని చించొల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం రోజు సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ మంజూరైనటువంటి ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఆదేశించినటువంటి కొలతల ప్రకారం మాత్రమే ఇండ్లు నిర్మించుకోవాలని, లేని యెడల ప్రభుత్వమందిస్తున్నటువంటి ఆర్థిక సహాయం అందదని ఆమె తెలిపారు. లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణానికి అవసరమైనటువంటి ప్రక్రియ ప్రకారం డబ్బులు జమ అవుతాయని, ఎవరైనా లబ్ధిదారులు ఇల్లు మంజూరైన ప్రారంభించినప్పటికీ మండల సమైక్య నుండి ఆర్థికంగా లక్ష రూపాయలు మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట మండల పరిషత్ అధికారి మెహబూబ్, మాజీ సర్పంచ్ అంబయ్య, కార్యదర్శులు ప్రవీణ్, గంగారం తదితరులు ఉన్నారు.



# మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**సూర్య కమ్మర్ పల్లి**

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కమ్మర్పల్లి మండల పరిధిలో ఉన్న ప్రతి ఒక్క మహిళను సంబరాల్లో భాగస్వామ్యం చేయాలని కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య పేర్కొన్నారు.మంగళవారం కమ్మర్పల్లి ఐకెపి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చిందని ఇందులో భాగంగా భారీ స్థాయిలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు వడ్డీ రాయితీ సైతం మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సమాఖ్యల చేత పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా యూనిఫామ్ తయారీ పాఠశాల మరమ్మత్తుల వంటి కార్యక్రమాలను సైతం చేపడుతుందని వివరించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఐకెపి సంఘాల్లో చేరాలని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకాలను ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని అన్నారు. స్థానిక మండల తహసిల్దార్



జి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఊరురా నిర్వహించేందుకు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అందిస్తున్న అన్ని పథకాలను మహిళల పేరు మీదనే ఇస్తోందని మహిళల పేరుపై పథకాలు మంజూరు చేయడం ద్వారా అవి దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అవుతాయని అన్నారు.మహిళా శక్తి సంబరాల యొక్క ఉద్దేశాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని తాసిల్దార్ పిలుపునిచ్చారు.ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది అని తద్వారా ఊరంతా బాగుంటుందని అన్నారు ప్రతి ఒక్క మహిళ గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణకు కృషి చేయాలని స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వనమహోత్సవం కార్యక్రమంలో కూడా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకెట రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను రూపొందిస్తుందని భవిష్యత్తులో మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంపొందించేందుకు దిశగా ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఐకెపి ద్వారా అందించిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు.

ఏపిఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళను ఐకెపి సంఘంలో చేర్పించాలని ఇందుకు ఈనెల 16వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ సంబరాల కాలంలోనే అర్హత ఉన్న అన్ని సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందజేయాలని అన్నారు.

ఈ సందర్భంగా ఐకెపి కార్యాలయాన్ని సమావేశ కార్యాలయన్ని ముగ్గులు, పుష్పాలతో అందంగా అలంకరించి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి సిసిలు వర్ధన్, శ్రీనివాస్, నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి,అలేఖ్య సిబ్బంది అనసూయ, ధనలక్ష్మి,సత్తెమ్మ గ్రామ సమాఖ్యల ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

## బోధన్, సాలూర మండలాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ల నియామకం....

**సూర్య బోధన్ రూరల్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు మరియు గ్రామాలలో శాంతిభద్రతలను ప్రతిష్టంగా ఉండాలని ఉద్దేశంతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ సాలురా మండలాలలోని 37 గ్రామాలకు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులను ఒక్కో గ్రామానికి ఒక్కొక్కరిని నియమించడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్సై మచ్చందర్ రెడ్డి తెలిపారు. గ్రామాల వారిగా నియమించిన పోలీసుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. 1. ఏఎస్ఐ, ఎస్ నాగభూషణం 9182190669( పెంటకూర్థు, పెంటఖుర్ద్ క్యాంపు )2. ఏఎస్ఐ రేణుకాదేవి 8106470149 ( నాగన్ పల్లి,సాలూర క్యాంప్ 3. %ఎఛ% బతిని లింగమయ్య 9493042256( హున్సా, మందర్నా )4. %ఎఛ% బాణవత్ రాములు 9440355184 ( ఉట్పల్లి, రాజీవ్ నగర్ తండా )5. %ఎఛ% అడపా కిషన్ 9441850191 ( సాలూర, తగ్గెలి )6. %ఎఛ% శివరాం లింగయ్య 9014371550 ( కోపర్గా, హంగార్గ )7. %ూఛ% గంగాధర్ 9848968850 ( సాలంపాడ్, సాలంపాడ్ క్యాంప్ )8. %ూఛ% మచ్కూరి బాలరాజు 9550688862 ( భవానిపేట్ )9. శ్రవణ్ కుమార్ 8985869838 ( చిన్నమావంది, పెద్దమావంది )10. తోకల లక్ష్మణ్ 9948717216 ( కొప్పర్తి క్యాంప్ )11. శ్రీరామ్ హరిచరణ్ 8712532602 ( పెగడపల్లి భూలక్ష్మి, క్యాంప్ )12. గంట నరేష్ 8008689977 ( కల్దుర్కి, సిద్దాపూర్ )13. నట్కర్ స్వాతి 7331163085 ( పెంటాకలాన్ )14. స్రవంతి 7702734946 ( లంగాడాపూర్ )15. రాశి 6305467262 ( బర్దిపూర్ )16. మెట్టు స్వస్తిక్ కుమార్ 8686291696 ( ఖండగామ్, బిక్నెల్లి )17. పి అనిరుద్ కుమార్ 6281058237 ( అందాపూర్ )18. ఏముల విశాల్ 9295959393 ( ఏరాజ్ పల్లి )19. హరీష్ గౌడ్ 9948566314 ( మినార్ పల్లి, సంగం )20. ఎస్.కె జావిద్ 9676433454 ( కుమ్మన్పల్లి,ఖాజాపూర్)21. ఎండి రియాజ్ 7207069786 ( పత్తేపూర్, జాడి, బందరుపల్లి)22. గైని స్రవంతి 9381545062 ( రాంపూర్

## ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సాధారణ తనిఖీలో భాగంగా ఈ.వి. ఎం. గోదామును పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఈ.వి.ఎం. గోదామును సందర్శించి సిసి కెమెరా ను మరియు ఇతర భద్రత అంశాలను పాటిశీలించి సాధారణ తనిఖీలో భాగంగా ఈ రోజు ఇవిఎం గోదాంను తనిఖీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనీల్ నాయబ్ తహసీల్దార్ , తదితరులు ఉన్నారు.

## అమ్మ భాష కోసం- అక్షర పల్లకి

**- విశ్రాంత ఉపాధ్యాయుడి ఆ విశ్రాంత కృషి**

**సూర్య వేల్పూర్**

తెలుగు భాష కోసం విశ్రాంత ఉపాధ్యాయుడు అవిశ్రాంతిగా కృషి చేస్తూ వేల్పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాష పై పట్టును సాధించడానికి పట్టుదలగా శ్రమిస్తున్నాడు.

ఆయనే వేల్పూర్ ముద్దుబిడ్డ ఎమ్మెస్ ఆచార్య విశ్రాంత ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడిగా ఎనలేని సేవలను అందించి యాదృచ్ఛికంగా తెలుగు భాష పై జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని తెలుగు భాష పై మక్కువను పెంచుకోవాలని ఈ తరం విద్యార్థులకు బోధిస్తున్నాడు .దీనికోసం అక్షర పల్లకి అనే కార్యక్రమాన్ని ప్రారంభించి ఉన్నతాధికారుల అండదండలతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాడు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశంతో ఈరోజు కాల నిర్ణయ పట్టిక ప్రకారం అక్షర పల్లకి శిక్షణ తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేల్పూర్ లో ప్రారంభించారు . దీనికి సహాయ సహకారాలు ప్రధానోపాధ్యాయులు అందిస్తూ పిల్లలకు ఫైవ్ స్టార్ చాక్లెట్లు పంచి మా అందరి ఆశయం మీరు తెలుగులో పట్టు పెంచుకోవాలని అదే మాకు కావాలని 6 మరియు 7 తరగతుల విద్యార్థులకు స్ఫూర్తిని అందించారు.రాసుకోవడానికి పిల్లలందరికీ వారి అమృత హస్తాలతో నోట్ బుక్స్అందజేశారు.ఈనాటి శిక్షణా కార్యక్రమంలో మీరందరూ స్టార్లే ఈరోజు నుండిప్రతి విద్యార్థి పేరు చెప్తూ పక్కన స్టార్ అని చెప్పాలి అని విద్యార్థుల్లో ప్రేరణను తన శక్తి మేరకు నింపే ప్రయత్నం చేశారు. తొలి రోజే కాలం ఎలా గడిచిందో ఆనందానికి అవధులు లేకుండా ఉంది అని కాలం తెలియ రాలేదు అన్నారు. విద్యార్థులకే కాదు నాకు కూడామన అందరి ఆశయం నెరవేరాలి ఆయన ఆకాంక్షించారు .తెలుగు భాష పై ఈనాటి పిల్లల హృదయ స్పందన మీరే అడిగి తెలుసుకోవాలన్నారు,తెలుగు భాష రక్షించబడాలి ఆకాంక్షిద్దాం అంటూ ముందుకు వెళ్తున్నారు.

## దుర్గామాత ఆలయం కు స్థలం విరాళం.

**సూర్య- నస్రుల్లాబాద్**

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న దుర్గామాత ఆలయంకు గ్రామంలోని ఓ కుటుంబం స్థలాన్ని విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన ఉమా,నారా గౌడ్ దంపతులు 20 లక్షల విలువగల తమ సొంత స్థలంను గుడి నిర్మాణం కొరకు విరాళంగా అందజేశారు. మంగళవారం గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు స్థలం కుసంబంధించిన పత్రాలను అందజేశారు. విలువైన స్థలాన్ని ఆలయానికి విరాళంగా అందజేసిన ఉమా నారాగౌడ్ దంపతులను గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**- ఎంపీడీవో నరేష్ లింగంపేట్**

**సూర్య,లింగంపేట్**

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ అన్నారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామంలో ప్రతి కుటుంబం ఆరు మొక్కలు పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,ఎంపీవో మలహరి,ఈవో శ్రావణ్ కుమార్,ఈసి మూస్త్యాల పెద్ద రాజు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు భైరయ్య,సుప్పాల రాజు,దూరిషెట్టి అశోక్,కుమార్ గుండ బాలకిషన్, కౌడ రవి,తలారి సాయిబాబా,కేజీవీబీ ఉపాధ్యయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

**సూర్య బాల్కొండ**

మాజీ మంత్రివర్యులు బాల్కొండ శాసనసభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం బాల్కొండ పట్టణానికి చెందిన తోట గంగారం12000, పిట్ల అనూజ14000, బోడ రాజేశ్వర్ 15000,బోడ రాజేశ్వర్ 5000,అంజా గౌడ్ 9000 వేల చెక్కులని పంపిణి చేసిన బిఆర్ఎస్నాయకులు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సాగర్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేష్, మండల ఉపాధ్యక్షులు %వీ-ూ% షాహిద్,మాజీ ఎంపీటీసీ కన్న పోశెట్టి, మాజీ ఎంపీటీసీ రామ్ రాజ్,సొసైటీ డైరెక్టర్ ప్రసాద్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేంపల్లి చిన్న బాల రాజేశ్వర్, కాల గంగారం, హాస్టల్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ తెలుగు విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ %ు%  సైన్స్ (ఎ) కళాశాల, కామారెడ్డి తెలుగు విభాగంలో ఈ రోజు ఎం. ఏ. తెలుగు ప్రథమ సంవత్సరం విద్యార్థులు, ఎం. ఏ. తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 'వీడ్కోలు సమావేశం' ఘనంగా నిర్వాహించారు. ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా హాజరైన కళాశాల ప్రినిపాల్ డా. కె. విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగి, ఈ కాలేజీలో చదువుకొని గొప్ప గొప్ప స్థాయిల్లో ఎదిగినటువంటి వారు ఉన్నారు. అలాంటి కాలేజిలో 'మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్' అభ్యసిస్తున్న మీరు భవిష్యత్తులో అన్నీ అంశాలపై అవగాహన పెంపొందించికొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అభిలషించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు భాషను ఎం. ఏ. స్థాయిలో చదువుకుంటున్న విద్యార్థులు భాషను కాపాడుకొని ముందు తరాలకు అందించాలని ఆకాంక్షించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. విశ్వప్రసాదు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసి వారికి సంతోషంగా వీడ్కోలు ఇవ్వడం అభినందనీయమని తెలుపుతూనే అధ్యాపకులు కోరుకున్నట్టు కళాశాలకు మంచిపేరు తీసుకొచ్చేలా అందిన అవకాశాలను సద్వినియోగం  చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకొవాలన్నారు. ఈ సమావేశంలో ఇతర అధ్యాపకులు కళాశాల %×ూాజ% కోఆర్డినేటర్ డా. జయప్రకాశ్, హిందీ శాఖ అధ్యక్షులు డా. జి. శ్రీనివాసరావు, తెలుగు శాఖ అధ్యాపకులు కె. రవి కుమార్, జి. మల్లేష్, ఎన్. ఆంజనేయులు డా. రమేష్, డా. సత్యం మరియు విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

